తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## ఖమ్మం
గురువారం 9-5-2024 | పేజీలు : 6



## రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం

- జిల్లా వ్యవసాయ భూములను గోదావరి జలాలతో తడుపుతాం
- రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ.. కిసాన్ కాంగ్రెస్ సమ్మేళనంలో మంత్రి తుమ్మల
- ప్రజా సేవ చేసుకుంటా ఒక్క అవకాశం ఇవ్వండి: రఘురాం రెడ్డి

5లో





### రాజ్యసభలో నేనున్నా..

# లోక్‌సభకు నాతమ్ముడిని పంపండి

- ఆయన గెలుపు ఖాయమే.. భారీ మెజారిటీ కోసమే ప్రచారం
- కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి వ్యాఖ్య
- రేణుక అక్కను ఆదరించారు.. నాకూ అవకాశం ఇవ్వండన్న రామసహాయం
- ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డా. పులిపాటి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం ప్రతినిధి మే 8 ప్రజా జ్యోతి:** "నేను రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నా.. నా తమ్ముడు రామసహాయం రఘురామిరెడ్డిని లోక్ సభకు పంపించండి.. ఆయన పార్లమెంటులో అడుగు పెట్టడం ఖాయమే.. మెజారిటీ కోసమే మనందరి తాపత్రయం.." అని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. రఘురామిరెడ్డిని ఎంపీగా గెలిపిస్తే జిల్లాలోని ముగ్గురు మంత్రుల సహాయ సహకారాలతో మేమిద్దరం జిల్లాను ప్రత్యేకంగా అభివృద్ధి చేసే గొప్ప అవకాశం కలుగుతుందని చెప్పారు. ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బుధవారం ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డికి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ స్థానంలో బిజెపి పోటీ చేయడం శోచనీయమన్నారు. ఆ మతతత్వ పార్టీని అరికట్టకపోతే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. తాజా ఎన్నికల్లో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఉద్ఘాటించారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రామసహాయం రఘురామిరెడ్డిని సోనియమ్మ ఆచితూచి ఎంపిక చేశారని తెలిపారు. వందలాది ఎకరాలను దానం చేసిన

మిగతా 2లో



### బీజేపీ అభ్యర్థి గెలుపే

# తెలుగు దేశం లక్ష్యం

- ఎన్ డీ ఏ మిత్రపక్షాల ర్యాలీ తో దద్దరిల్లిన ఖమ్మం
- కదంతొక్కిన బీజేపీ, తెదేపా, ఎం ఆర్ పీ ఎస్ శ్రేణులు



**ఖమ్మం ప్రతినిధి మే 8 ప్రజాజ్యోతి:** పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి సంపూర్ణ మద్దతుగా తెలుగు దేశం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, జనసేన నాయకులు, కార్యకర్తలు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మోడీ పాలనను ప్రస్తుతిస్తూ వినోద్ రావు అనుకూల నినాదాలతో ఖమ్మం మార్మోగింది. ర్యాలీ మొదలు కావడానికి ముందుగా వినోద్ రావు, కాకతీయ వంశానికి చెందిన మహారాజా కమల్ చంద్ర భంజ్ దేవ్ కాకతీయ తో కలిసి జిల్లా టీడీపీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ కి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయం నుండి సందడి సందడిగా సాగిన ర్యాలీ పాత బస్టాండ్ దాకా ఆనందోత్సాహాల

మిగతా 4లో

# రాజ్యసభలో నేనున్నా.. లోక్ సభకు నా తమ్ముడిని పంపండి






(మొదటిపేజీ తరువాయి)

దాతృత్వం ఆ కుటుంబానికి సొంతమని కొనియాడారు. సురేందర్ రెడ్డి ఎంపీగా, ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తి అని, ఆయన కుమారుడిగా మన ముందుకు వచ్చిన రఘురాం రెడ్డిని మనందరం ఆదరించి ఢిల్లీ సభకు పంపాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి పాలకుడు దేశాన్ని 10 సంవత్సరాలు పరిపాలించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కలియుగం అంటే ఇదేనేమోనని ఎద్దేవా చేశారు. మళ్లీ బిజెపిని అధికారంలోకి తీసుకొస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేస్తారని విమర్శించారు. తాజా ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు మన వెంట నడుస్తున్నాయని, కాంగ్రెస్ ను గెలిపించుకుంటే జిల్లాను నలుదిక్కులా అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా తనను ఆదరిస్తున్న జిల్లా ప్రజలు ఈసారి నా తమ్ముడు రఘురామిరెడ్డి ని గెలిపించి లోక్ సభకు పంపాలని ఆమె పిలుపునిచ్చారు.

**నామా గెలిస్తే కేంద్రమంత్రి ఎలా అవుతారో..?**

ఖమ్మం ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలిస్తే కేంద్ర మంత్రి ఎలా అవుతారో రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. ఈ మాటల వెనుక ఆ రెండు పార్టీల మధ్య కొనసాగుతున్న రహస్య ఒప్పందం ప్రజలకు తెలిసిపోతుందని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ శ్రీరాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తుందన్నారు. మన భద్రాద్రి రామయ్యను మరిచిన మోడీ కి ఈసారి ఎన్నికల్లో ఆ రాముడే బుద్ధి చెబుతాడని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ పాలనలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా కూడా పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం ఆకాశాన్ని చూస్తున్నాయని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని మోడీ 10 ఏళ్ల పాటు ఆ వాగ్దానాన్ని మరిచిపోయారని దుయ్యబట్టారు. రైల్వే స్టేషన్లు, ఎయిర్పోర్టులను ఇంకా మరెన్నో ప్రభుత్వ రంగ సంస్థలను అదాని, అంబానీలకు కట్టబెట్టడం ఒక్కటే మోడీ ముందున్న ఎజెండా అని విమర్శించారు. సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కూడా మోడీ విచ్చలవిడిగా వాడుకున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దేశాన్ని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం ఎంపీగా రేణుక అక్కకు చాలా అవకాశాలు ఈ జిల్లా ప్రజలు ఇచ్చారని, ఈసారి ఆ అవకాశాన్ని తనకు ఇవ్వాలని రఘురామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. రేణుక చాలా అగ్రెసివ్ నాయకురాలని, ఆమె దగ్గర తాను క్లాసులు తీసుకుంటానని చెబుతూ నవ్వులు పండించారు.

**ఆ టెంపుల్ లో ఆ కుటుంబం పేరిటే తొలి అర్చన..**

కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి స్థానికుడు కాదు అని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఖమ్మం పౌర సమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రఘురామిరెడ్డి తండ్రి గారైన సురేందర్ రెడ్డి పేరిట ప్రతిరోజు తొలి అర్చన జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయన స్థానికుడు కాకపోతే ఆ దేవాలయంలో ప్రతిరోజు అర్చన ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆ దేవాలయ వ్యవస్థాపకులు సురేందర్ రెడ్డి అని తెలిపారు. ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి పక్కా లోకల్ అని ఉద్ఘాటించారు. పొంగులేటి శ్రీనన్న ఎంపీగా కొనసాగిన ఐదేళ్లలో 50 ఏళ్ల మన్నన పొందారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని పులిపాటి కొనియాడారు. అలాంటి సౌమ్యత కలిగిన వ్యక్తి రఘురామిరెడ్డిని కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రామ సహాయం కుటుంబం యావత్తు నిరుపేదలకు దానధర్మాలు చేయడంలోనే నిమగ్నమయ్యారని తెలిపారు. ఆస్తులను విద్యాలయాలకు దానం చేసిన గొప్ప దాతృత్వం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన రఘురాం రెడ్డికి ఎంపీగా పట్టం కట్టడంలో ప్రతి ఒక్కరు నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పులిపాటి నాకు మూడు దశాబ్దాల సహచరుడు..

డాక్టర్ పులిపాటి ప్రసాద్ తనకు మూడు దశాబ్దాల సహచరుడని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నలమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి తాము రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత దక్కకపోయినప్పటికీ పులిపాటి ఖమ్మంలో పులిలా బతికాడని కొనియాడారు. ప్రతి మనిషికీ ఒకే జన్మ ఉంటుందని, ఆ జన్మను సార్థకం చేసుకోవడంలోనే వారి గొప్పదనం దాగి ఉంటుందని తెలిపారు. పులిపాటి ప్రసాద్ ప్రధానమంత్రితో సైతం అవార్డులను పొందిన ఘన చరిత్రను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపు కోసం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం గొప్ప పరిణామని తెలిపారు. రఘురాం రెడ్డి నాన్ లోకల్ అంటూ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, ఆయన పక్కా లోకల్ అని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఇచ్చినట్లే ఎంపీ అభ్యర్థి రామ సహాయానికి కూడా భారీ మెజార్టీని అందించి కాంగ్రెస్ కు, ఆ పార్టీ అధినేత్రి సోనియమ్మకు కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కమ్మజన సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఇ రామారావు, ప్రముఖ న్యాయవాది నిరంజన్ రెడ్డి, జహీర్ అలీ, బేబీ స్వర్ణకుమారి తో పాటు ఖమ్మంలోని ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారులు సుమారు 6 వందల మంది ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను ఖమ్మం పౌర సమితి ఆహ్వాన కమిటీ సభ్యులు నిర్వహించగా, భారీ జన సందోహంతో సభ సక్సెస్ అయినందున డాక్టర్ పులిపాటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి 170 కుటుంబాలు చేరిక.

**రోజురోజుకీ ప్రజలలో ఆదరణ కోల్పోతున్న టిఆర్ఎస్...**

**సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లోకి చేరుతున్నారు...**

**డాక్టర్ మట్టా.. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు...**

**సత్తుపల్లి మార్చి 8: (ప్రజా జ్యోతి)అర్సి :**పట్టణ మండలంలో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో గురువారం రాజీవ్ కాలనీ 7వార్డు నుండి 70 కుటుంబాలు, మండల పరిధిలో ని కిష్టారం గ్రామం నుంచి 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరినారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద విజయ కుమార్ వారిని సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ కండువలు కప్పి ఆహ్వానించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని, కొత్త పాత అనేది లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేద్దామన్నారు... అంతే కాకుండా రానున్న పార్లమెంట్ ఎలక్షన్లో నిలబడ్డ అభ్యర్థి రామసహాయం రఘురామ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల గుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గాదె చెన్నారావు, అక్కి రెడ్డి, షరీఫ్, రామకృష్ణ, సారథి ,స్వప్న, ఆంగోతు రామారావు, కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు ఉన్నారు.

## నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి ప్రచారం.



**ముదిగొండ మే 08(ప్రజా జ్యోతి) :** ఖమ్మం పార్లమెంటు ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలో కమలాపురం,అయ్యగారి పల్లిలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నూకా లింగస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. నామ నాగేశ్వరరావు గుర్తు అయిన కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకటనారాయణరెడ్డి, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మరికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొజ్జ పెద్ద భూపతి,డాక పుల్లారెడ్డి, మరికంటి లాలయ్య, చల్లగొండ్ల జగ్గయ్య, ఇబ్రహీం షేక్ బుజ్జా, ఇలవల వెంకటరెడ్డి, ఆకోజు వెంకటనారాయణ చారి, కాకుమాను ఖాదర్ రెడ్డి, కాకుమాను రమణారెడ్డి, గురిజాల ఏసోబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది

**జనసేన నాయకులు: జిల్లేళ్ళ మహేష్ బాబు**

**పెనుబల్లి, మే 08, (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు మే 13న జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా అన్ని పార్టీలు ప్రచారంలో ఊపందుకున్నాయి. ప్రధానంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఠాపురం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో లక్ష మంది పైగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే, ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు చెందిన నాయకులు జిల్లేళ్ళ మహేష్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో గెలవాలని నియోజకవర్గ పరిధిలో చేబ్రోలు, కత్తిపూడి, పిఠాపురం, నాగులపల్లి, మల్లారం తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే వర్మ, తెలంగాణా జనసేన పార్టీ ఇన్చార్జి శంకర్ గౌడ్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో జనసేన పార్టీ పై విశేష స్పందన కన్పిస్తుందని, మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో గెలువబోతురని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటే విజయ్ సాయి, గోదా చెన్నారావు, షేక్ యాకుబ్ పాషా, గరిడేపల్లి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు విధులు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి....

**సత్తుపల్లి మార్చి 8 (ప్రజా జ్యోతి) ఆర్. సి:** విద్యుత్ వారోత్సవాల్లో భాగంగా మే మొదటి తారీకు 9 వ తారీకు వరకు జరిగే భద్రత వారోత్సవాలు బుధవారం పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు... ఈ సమావేశం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ట్రాన్స్ కో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రిపేర్లు చేసేటప్పుడు నాణ్యమైన పరికరాలు వాడాలని విద్యుత్ పట్ల మొత్తంగా ఉండాలని రక్షణతో కూడిన పనులు చేయాలని కార్మికులకు సూచించారు. నిర్లక్ష్యం ఉంటే ప్రాణానికే ప్రమాదం అని ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలి అన్నారు... వినియోగదారులు కూడా విద్యుత్ పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ ప్రసాద్ ఏ ఈ లో శరత్, సుజాత ,అంకారావు, అనిల్ ఫోర్ మెన్ లు, లైన్ ఇన్స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటే.. కాంగ్రెస్ కే మా బీసీల మద్దతు..

**ఎజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్.**

**సత్తుపల్లి మార్చి 8:(ప్రజా జ్యోతి) ఆర్.సి:** పట్టణంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కార్యాలయంలో బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటేనని, గత పది సంవత్సరాలుగా అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఈ రెండు పార్టీలు బీసీలకు చేసేంది ఏమీ లేదని భవిష్యత్తులో చేస్తారని ఆశలు కూడా లేవని అందుకే బడుగు ,బలహీన వర్గాలకు ఎల్లవేళలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని కాబట్టి మా పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని ఆయనఅన్నారు. గత ప్రభుత్వం బీసీలను, దళితులను, గిరిజనులు, ఉద్యోగులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని కాబట్టే కేసిఆర్ కోటని బద్దలు కొట్టి రాష్ట్రంలో ప్రజలు ప్రజా సంక్షేమ పరిపాలన అందించే కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకు వచ్చారని ఆయన అన్నారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులాల వారీగా జనగణ చేస్తుందని, ఆ విధంగా చేయటం వల్ల భవిష్యత్తులో చట్టసభల్లోకి బీసీలు వచ్చే అవకాశం పెరుగుతుందని



బీసీల జనాభా ఎంత ఉందో దేశంలో కూడా ఒక స్పష్టత వస్తుందని తద్వారా చట్టసభలో రిజర్వేషన్లు వచ్చి బీసీలకు న్యాయం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్స వెంకటేశ్వర్లు సత్తుపల్లి మండల అధ్యక్షులు పొమర్తి నాగేశ్వరరావు , జిల్లా నాయకులు రంగారావు, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, టోపీ శీను,కమల్ పాషా ,మానుకోట ప్రసాద్, కిషన్ సెల్ జిల్లా కార్యదర్శి సాయి శ్రీనివాస్, ఆనంద్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ను గెలిపించండి - భారత రాజ్యాంగాన్ని రక్షిస్తుంది

- రాజ్యాంగాన్ని మారుస్తా అన్న బిజెపి బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకుడు- తెలంగాణ నిరుద్యోగ జెఏసి చైర్మన్ కోటూరి మానవతారాయ్





**ప్రెస్ క్లబ్ ఖమ్మం మే 8 ప్రజాజ్యోతి:** పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీని ఓడించి,భారత రాజ్యాంగంలో రిజర్వేషన్ లను కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని మారుస్తానున్న బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని తెలంగాణ నిరుద్యోగ జెఏసి చైర్మెన్ కోటూరి మానవతారాయ్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ నిరుద్యోగ జెఏసి, కె.యూ జెఏసి, ఓయూ జెఏసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తానని మాట ఇచ్చి, భర్తీ చేయకుండ నిరుద్యోగులను మోసం చేసిన మోడీ,బిజెపిలను ఓడించి, తిరుతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ లలో ఖాళీగా ఉన్న సుమారు 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండ,నిరుద్యోగ సమస్యను పెంచి పోషించిన బిజెపి పార్టీకి ఓటమి తప్పదన్నారు, తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని ఒక్కొక్కటిగా అమ్మివేస్తూ, ఆ సంస్థల్లో ఎస్.సి,ఎస్.టి,బి.సి మైనార్టీ ఉద్యోగాలను ఎత్తివేస్తూ, పరోక్షంగా రాజ్యాంగంలో రిజర్వేషన్లను ఎత్తివేసే బీజేపీ పార్టీ కుట్రలను తిప్పికొట్టాలన్నారు, కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు కట్టుబడి ఉందని,రేవంత్ రెడ్డి వర్గీకరణ కోసం సుప్రీం కోర్టులో కొట్లాడుతుంటే,అధికారంలో ఉన్న బీజేపీ వర్గీకరణ చేయకుండ మాదిగలను నయవంచన చేస్తుందన్నారు, ఇప్పుడు దళితులు అంత ఐక్యమై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనారు, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఖమ్మం ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జెఏసి రాష్ట్ర నాయకులు. కేయా జెఏసి చైర్మెన్ డాక్టర్ మేడారపు సుధాకర్,తాళ్లపల్లి నరేష్. మహ్మద్ మహబూబ్ పాషా,జి సుమన్,బాబా,కృష్ణ,ఐ,రవీందర్, వినోద్,జాని పాషా,వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే ఎమ్మెల్యేకు అండగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సత్తుపల్లి, మార్చి 8:(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు యాభై రెండు కుటుంబాలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రశాంతంగా జీవిస్తున్న తమ బ్రతుకులపై సింగరేణి కాలుష్య కుంపటి పెట్టిందని, సింగరేణి ప్రభావిత కాలుష్యం నుండి కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీకి విముక్తి కలిగించేందుకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు చేస్తున్న కృషికి తోడుగా ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈనెల పదమూడు న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డికి అఖండ విజయం చేకూరాల పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారోజు నాగేశ్వరరావు, మారోజు వెంకటేష్, పిల్లి పుల్లయ్య, పత్రా నాగరాజు, పాలకుర్తి రాజేష్, పిల్లి ముత్తయ్య, నక్క వెంకటేశ్వరరావు, పత్రా విజయ, పత్రా నాగరాజు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.



# బీజేపీ అభ్యర్థి గెలుపే తెలుగుదేశం లక్ష్యం





(మొదటిపేజీ తరువాయి)

మధ్య సాగింది. జడ్పీ సెంటర్ దగ్గర వినోద్ రావు మాట్లాడుతూ.... తాను గెలిస్తే తెలుగు దేశం పార్టీ, ఏమ్మార్పిఎస్, జనసేన పార్టీలు గెలిచినట్టేనని అన్నారు. అన్ని రంగాల్లో ఖమ్మం ను అభివృద్ధి చెందేలా విజన్ తో ముందుకువెళ్తామని చెప్పారు. ఖమ్మం జిల్లా గిరిజన బిడ్డలు క్రీడా రంగంలో అభివృద్ధి చెందాలని, విద్యావంతులు, జర్నలిస్ట్‌లు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉండేది మన జిల్లా వారే అని చెప్పారు. జిల్లాలో సరైన ఐటీ కంపెనీ లు, విద్యాలయాలు లేవని తనకు ఒక్క అవకాశం ఇస్తే జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని చెప్పారు. టిటిడిపి పార్లమెంటు అధ్యక్షుడు డాక్టర్ రామనాథం మాట్లాడుతూ అధినాయకత్వం సూచన మేరకు తమ సంపూర్ణ మద్దతు తాండ్ర వినోద్ రావుకి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు అవకాశం లేదన్నారు. సచ్చరిత్ర గలిగిన వినోద్ రావును గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మోడీ కి ఎన్టీ ఆర్ అంటే అమిత గౌరవమని చెప్పారు. కాకతీయ మహారాజ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీకి, వినోద్ రావు కి ఇంత మద్దతుగా నిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేంద్రమోదీ ఏదైనా మాట ఇచ్చాడంటే తప్పకుండా మాటను నిలబెట్టుకుంటాడని అన్నారు. పది సంవత్సరాలలో భారత దేశం ఎంత అభివృద్ధి చెందిదో ప్రజలందరూ గమనించాలన్నారు. తెలుగు ప్రజల అభ్యున్నతికి ఎన్టీఆర్, చంద్రబాబుల అవిరళ కృషి ఎంతో ఉందని గుర్తుచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బిడ్డ వినోద్ రావు మీ కోసం మీ ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం వచ్చాడని ఆయనను ఆశీర్వదించి బీజేపీకి ఓటు వేసి ఢిల్లీకి పంపించాలన్నారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సునీల్ మాట్లాడుతూ - వర్గీకరణ విషయంలో మోడీ హామీ మేరకు తాము బీజేపీ కి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, యువజన అధ్యక్షులు నున్నా నవీన్, కన్నీటి పృథ్వి, లక్ష్మణ్, అప్పారావు, బీజేపి నాయకులు గల్లా సత్యనారాయణ, నున్నా రవి, చావా కిరణ్, నంబూరి రామలింగేశ్వర రావు, రుద్ర ప్రదీప్, కుమిలి శ్రీనివాస్, అల్లిక అంజయ్య, తాజునోత్ భద్రం, పిల్లలమర్రి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ, తెదేపా నాయకులు తెదేపా జిల్లా కార్యాలయంలో సమావేశమై ర్యాలీ విజయవంతం చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల వ్యూహాన్ని పటిష్ఠంగా అమలుచేసి వినోద్ రావు కి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

- 57వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తమ్మిశెట్టి పరశురాం ను కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కండువాలు కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం మే 8 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆమోదంతో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 40 వ, డివిజన్ బి.ఆర్.ఎస్ మైనారిటీ మరియు బిసి సెల్ అధ్యక్షులు షేక్ యాసీన్, పగిళ్ల గోపి, జహంగీర్, అయ్యాజ్. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సమీక్షంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలోకి వచ్చానని 57వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తమ్మిశెట్టి పరశురాం అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అయిన రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పొంగులేటి శీనన్న అభిమానులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ గడ్డి కొప్పుల ఆనందరావు, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ ఆహాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్బాస్, కాంగ్రెస్ సోషల్ మీడియా ఆర్గనైజర్ షేక్ అబ్దుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు





# నిస్వార్థ సేవకు దక్కిన అరుదైన గౌరవం

**ఘనంగా ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలు**

**సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇరుగు నవీన్ కు ప్రశంస జ్ఞాపిక అందజేత**

**బోనకల్,మే 08,ప్రజాజ్యోతి:** ఉదయం లేచిందే తడువు తన ఇంటికంటే సమాజంలో రక్తహీనతతో బాధపడుతున్న పలు వ్యాధులకు సంబంధించిన చిన్నారులకు తన వంతు ఏదో రూపంలో సాయం చేయాలని ఆ మంచి గుణం ఎందరో ప్రాణాలను నిలబెట్టింది.తాజాగా ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను సంకల్ప స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం లోని కోణార్క్ హెూటల్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా తలసేమియా చిన్నారులు ఆటలతో అలరించారు. ఎవరికీ తక్కువ కాకుండా మేము ఈ సమాజంలో ఉన్నత స్థాయి లో ఎదగగలం అని వారు చాటి చెప్పారు.ఇదే వేదికపై గత కొన్ని సంవత్సరాలుగా రక్త దాన శిబిరాలు నిర్వహించి,ఎంతో మందిని రక్త దానం చేసే దిశగా అతను కృషి చేయడమే కాక ఎందరో ప్రాణాలను కాపాడుతు వస్తున్నాడు ఆయువకుడు.బోనకల్ యువత అనే పేరుతో మండల, జిల్లా వ్యాప్తంగా ఎన్నో రక్తదాన శిబిరం కార్యక్రమాలు నిర్వహిస్తూన్న విద్యావంతుడు మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన ఇరుగు నవీన్, బుధవారం నవీన్‌కు సంస్థ నిర్వాహకులు ప్రశంస జ్ఞాపిక అందజేసి అభినందించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ 21 రోజులకోకసారి రక్తం మార్పిడి చేయకుంటే తలసేమియ చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకొని తన మిత్రులు, సహచరుల సహాయంతో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసుకుంటూ వస్తున్నట్లు నవీన్ తెలిపారు. ఇప్పటికీ రక్తదానం చేయాలంటే సమాజంలో కొంతమంది అపోహ కలిగి ఉన్నారని ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని,దానిపై అవహన కలిగి ఉండాలన్నారు. వివాహానికి ముందు ప్రతి ఒక్కరూ ఎచ్చీపి 2 పరీక్ష చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు నిర్వాహకులు అనిత,రవి,వంశీ, సందీప్, రితన్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ రైస్ పై మిల్లర్లు మరియు ఎఫ్ సి ఐ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్.

**ఖమ్మం ప్రతినిధి మే 8 ప్రజా జ్యోతి :** 2023-2024 సంవత్సరము ఖరీఫ్ మిల్లింగ్ కొరకు కేటాయించిన ధాన్యము సిఎంఆర్ నిబంధనల మేరకు ఎఫ్సిఐ కి బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రైస్ మిల్లర్లు, ఎఫ్సిఐ అధికారులతో అదనపు కలెక్టర్ సిఎంఆర్ రైస్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంఆర్ బియ్యం తరలింపులో ఎదురు అవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. రైస్ మిల్లర్లకు ఇవ్వవలసిన గోనె సంచులు, ఎఫ్సిఐ వారి వద్ద బియ్యము దిగుమతి కొరకు సరిపడు స్థలం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరుకు రైస్ మిల్లర్లందరూ ఇవ్వవలసిన బియ్యం ఎఫ్సిఐకి అప్పగించవలసినదిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.





## వినోద్ రావు విజయంతో ఖమ్మం అభివృద్ధి పథంలో నడుస్తుంది

### ప్రచారంలో బీజేపీ నాయకులు

**బోనకల్,మే 08, ప్రజాజ్యోతి:** మండలం కేంద్రంలోని వ్యాపార సముదాయాల వద్ద ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ బోనకల్ సెంటర్లో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్ ఆధ్వర్యంలో కమలం గుర్తుపై ఓటు వేసి వినోద్ రావునే గెలిపించాలని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రచారం చేశారు.ఈసారి ఖమ్మంలో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తాండ్ర వినోద్ రావుని నరేంద్ర మోడీ ప్రతినిధిగా ఖమ్మం నుంచి ఢిల్లీకి పంపించాలని కోరుతూ ప్రచారం నిర్వ హించారు. ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తూ ఈసారి పువ్వు గుర్తుకి ఓటేస్తామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్య క్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మందపల్లి పాపారావు బిజెపి సీనియర్ నాయకుడు జిదుగు వెంకటేశ్వర్లు,మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి,యువమోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరశురాం బిజెపి నాయకులు దొంతూ రాధాకృష్ణ, మరీదు రామారావు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మే 8 ప్రజా జ్యోతి:** ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ అధికారుల విధుల నిర్వహణపై ఉపాధ్యాయ యూనియన్లతో రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వంద శాతం పోలింగ్ సిబ్బంది పోలింగ్ విధులకు హాజరు కావాలన్నారు. పోలింగ్ సామాగ్రి తీసుకొనుటకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో, రిషిప్షన్ కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన అన్నారు. చల్లని త్రాగునీరు, అల్పాహారం, భోజన సౌకర్యం కల్పించామన్నారు. పోలింగ్ కేంద్రాలకు, పోలింగ్ కేంద్రం నుండి రిషిప్షన్ కేంద్రానికి, తిరిగి ప్రధాన కార్యస్థానానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, ఇడిసి లు జారీచేసినట్లు, వీటిద్వారా తమ ఓటుహక్కు ను వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారితోషకం చెల్లిస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ తో పాటు, వెల్ ఫేర్ కిట్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, పిఆర్టీయు ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఎస్టీయూ ప్రతినిధులు మాధవరావు, ఎస్కె. కరామత్ అలీ, టీఎస్ టీటీఎఫ్ ప్రతినిధులు పాపాలాల్, మంగ్యా నాయక్, టీఎస్ యూటీఎఫ్ ప్రతినిధులు రంజాన్, జీవిఎస్ఎం రావు, ఎస్టీఎఫ్ ప్రతినిధులు యాదగిరి, మన్సూర్, టీపీటీఎఫ్ ప్రతినిధులు విజయ్, నాగేశ్వరరావు, ఆర్యుపిపిటీఎస్ ప్రతినిధులు సుచరిత, ఉమాదేవి, టీఎస్జీహెచ్ఎంఏ ప్రతినిధులు వీరస్వామి, పీఆర్టీయుటీఎస్ ప్రతినిధులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన బిడ్డను ఆశీర్వదించండి... కత్తెర గుర్తుపై ఓటెయ్యండి

**ఖమ్మం మే 8 ప్రజా జ్యోతి:** ఖానాపురం హవేలీ పి ఆర్ దేవి అధ్యక్షతన ఆంతోని సురేష్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బహుజన కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న పార్టీలన్నీ మతోన్మాద, కుల ఉన్మాద పార్టీలే అని అన్నారు . 65 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో దళిత బహుజన జాతులకు ఒరిగేదేముందని. కుల గణన చెయ్యకపోవటమేనక కాంగ్రెస్ , బిజెపి కుట్ర దాగి ఉందని అణగారిన కులాలకు ఆర్థిక రాజకీయ హోదా తగ్గుతుంది అని. వారిని మభ్యపెడుతు వారి ఓట్లతో గద్దెనెక్కుతూ ఎనలేని సంపదను పోగు చేసుకుని 80% ఉన్న ప్రజలకు పేదరికాన్ని మిగిల్చారు... అందుకే ఈ అగ్రవర్ణ పార్టీలు బహుజన జాతులకు చేసింది ఏమి లేదని అన్నారు. అందుకే దళిత బహుజన రాజ్యం కోసం బహుజన మేధావర్గం ఆలోచన చేయాలని . బహుజన రాజ్యం రావాలంటే బహుజన అభ్యర్థులను గెలిపించుకొని పార్లమెంటుకు పంపడం వల్లనే మన సమస్యలు పరిష్కారమైతాయని అని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి ఆంటోనీ సురేష్ మాట్లాడుతూ ఎస్సీ లోని ఉపకులమైన దక్కలి కులానికి చెందినవాడినని నాకు ప్రజలు పడే బాధలు కష్టాలు కన్నీళ్లు తెలుసుకొని నన్ను పార్లమెంటుకు పంపితే ఈ దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీల బతుకులు మార్పు కొరకు గల విప్పుతానన్నారని అన్నారు. బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోడకండి రాంబాబు మాట్లాడుతూ కారం చెడులో దళితుల్ని చంపిన కమ్మ కులపు నెత్తురు చుండూరులో దళితుల్ని చంపిన రెడ్ల నెత్తురు సంబంధించిన




అభ్యర్థులే ఖమ్మం గద్దమీద పోటీ పడుతున్నారు మన అయ్యలను అన్నలను చంపిన ఈ దుర్మార్గపు కులాల అభ్యర్థులను రాజకీయ సమాధి కట్టెందుకు దళిత బహుజనులు ఆలోచన చేయాలి.. బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే వారి ఆస్తులు వారి కులాన్ని కాపాడుకుంటారు. బహుజన బిడ్డ ఆంథోనీ సురేష్ కి ఓటేస్తే బహుజన గొంతుకై నిలుస్తాడు ... 100 ఏళ్లుగా కమ్మలు , రెడ్లు చేసిన ఆర్థిక దోపిడీ పేద ప్రజలకు జాతీయం చేసేందుకు బహుజనులు ఐక్యమై బహుజన రాజ్యం సాధించుకుందాము అన్నారు. మాల హక్కుల పోరాట సమితి మాల గుతుపదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ధార వెంకయ్య మాట్లాడుతూ మాల జాతి ప్రజలందరూ ఆంటోనీ సురేష్‌కి మొదటి ఇవ్వాలని కోరారు.. దక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు మాట్లాడుతూ మా కులాన్ని గుర్తించిన బహుజన కమ్యూనిస్టు పార్టీకి అభినందనలు తెలియజేస్తూ కత్తెర గుర్తుపై అన్ని బహుజన కులాలు వారు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో మారేలు దానెలు, మధు, సత్యవతి, తోటపల్లి శ్రీను తదిరులు పాల్గొన్నారు .


# రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం



**ఖమ్మం ప్రతినిధి మే 8 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలోని రైతులెవరికీ కష్టం రానివ్వబోమని, అందుకు తగ్గట్టుగా కాంగ్రెస్ పాలన ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనానికి లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. వందరోజుల పాలనలో ఎంతో చేశామని, ఎన్నికల అనంతరం అభివృద్ధిని నిర్విరామంగా కొనసాగిస్తామని అన్నారు. రైతు దిగాలుగా ఉండకూడదని బీమా సదుపాయం కల్పించామని, తడిసిన ధాన్యాన్ని కొని అండగా నిలుస్తామని చెప్పారు. బడ్జెట్ సమావేశాల తర్వాత అధిక ప్రాధాన్య%శీ% ఇచ్చి.. అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందజేస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా లోపాలు జరగకుండా పర్యవేక్షిస్తామని తెలిపారు. పామాయిల్ పంటను ప్రోత్సహించి.. అధిక లాభాలు పొందేలా చూస్తామన్నారు. వైరా, లంకా సాగర్ ప్రాజెక్టులను గోదావరి జలాలతో నింపుదామని, జిల్లా సాగుభూములు అన్నిటిని తడుపుతామని ప్రకటించారు. సమయం తక్కువగా ఉంది మిత్రులారా.. అంతా గ్రామ గ్రామాన ముమ్మర ప్రచారం చేసి, రఘురాం రెడ్డిని భారీ



మెజారిటీతో గెలిపించాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రజాసేవ కోసమే వచ్చా..: జిల్లా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఎంపీగా పోటీ చేస్తున్నానని, అందరూ ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘురాంరెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, రాజ్యసభ సభ్యురాలి పర్యవేక్షణలో పనిచేస్తానని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అధ్యక్షతన.. జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగు సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం నగర కాంగ్రెస్అధ్యక్షులు మహమ్మద్ జావేద్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు సాదు రమేష్ రెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంకా తదితరులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పెద్దమండవలో ఇంటింటి ఎన్నికల ప్రచారం.

**ముదిగొండ మే 08(ప్రజా జ్యోతి):** ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలో పెద్దమండవ గ్రామంలో సిపిఐ(ఎం) కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రఘురామిరెడ్డి గుర్తు హస్తం గుర్తు ఓటర్లకు చూపిస్తూ,ఆగుర్తుపై అత్యధిక ఓట్లు వేసి రఘురామిరెడ్డిని గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం),కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందిమల్ల తిరుపతి,కోడె నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి మాదారపు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగు వేణు, సిపిఐ(ఎం) కాంగ్రెస్ పార్టీ, నాయకులు యడ్లపల్లి నరసింహారావు మాదారపు సత్యనారాయణ, అబ్బూరి ప్రసాద్, పెంట్యాల నాగేశ్వరరావు, మన్నెం వెంకటేశ్వర్లు, లంకెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో గోశాలలకు దాణా వితరణ



**ఖమ్మం మే 8 ప్రజా జ్యోతి :** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల వారికీ చైత్ర మాసం బహుళ అమావాస్య విశేషమైన తిథి (క్రోధి నామ సంవత్సరములో తొలి అమావాస్య ) పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించిన రూ.50,000/-ల విలువ గల గోదాణాను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు సభ్యులు సూరినేటి మల్లేశం, గజ్జి సూర్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, సుబ్బారావు, మోతుకూరి భద్రయ్య, చల్లా రమేష్ , వంగవీటి శ్రీనివా సరావు, బిజ్జాల శ్వరరావు,పెనుగొండ సాయికుమార్, కురువెళ్ళ వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉపేందర్ రావు,వంగవీటి నవీన్, సిరికొండ వెంకటేశ్వర్లు, ఈద్దెగాని నాగేశ్వరావు తదితరులతో పాటు గోశాల భాద్యులు ఓం నారాయణ ఖండేల్వాల్, కేసా హనుమంతరావు దాతలందరకు ధన్యవాదములు తెలిపి, గోప్రేమికులకు, దాతలందరకు అన్నప్రసాద వితరణ చేసినారు.

# మాదిగల మద్దతు బిజెపికే

- కాంగ్రెస్ మాదిగల శత్రువు పార్టీ
- ఒక్క %వీ% సీటు కేటాయించని కాంగ్రెస్ ను ఓడిస్తాం
- మంద కృష్ణ మాదిగ ని విమర్శిస్తే సహించేది లేదు
- తీవ్ర పరిణామాలు తప్పవు
- BRS కాంగ్రెస్ మాదిగల వ్యతిరేక పార్టీలు
- 10న మందకృష్ణ మాదిగ గారి పర్యటన విజయవంతం చేయండి
- ఖమ్మం లో కాంగ్రెస్ లో మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం శూన్యం
- ఖమ్మంలో తాండ్ర వినోద్ రావుని గెలిపించాలని ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి



**ఖమ్మం ప్రతినిధి మే 8 ప్రజాజ్యోతి:** ఖమ్మం కేంద్రంగా ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎస్సీ వర్గీకరణ అండగా ఉంటే రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన బిజెపి మాత్రమే మాదిగ మాదిగ ఉప కులాలు ఓటేసి గెలిపించాలని కోరడం జరిగింది ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు స్థానం శూన్యమని మాదిగల ప్రతినిధి అని చెప్పుకోవడానికి ఒక్కరు కూడా లేకపోవడం చాలా దురదృష్టకరమని ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వాళ్ళ కుటుంబీకుల కోసం ఉన్న ఆరాటం అత్యధిక జనాభా కలిగిన మాదిగల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం చాలా దారుణమని కాంగ్రెస్ నమ్ముకుని తిరుగుతున్న నాయకులకు ప్రజాప్రతినిధులకు మీరిచ్చే భరోసా ఏమిటో చెప్పాలని లేకుంటే మాదిగ నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించడం జరిగింది పార్లమెంటు ఎన్నికల్లో మూడు ఎస్సీ ఎంపీ స్థానాల్లో ఒక అసెంబ్లీ స్థానం ఎన్నికల జరుగుతుండగా ఒక్కరికి కూడా మాదిగలకు అవకాశం ఇవ్వకుండా మాదిగల అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ ఓడించడమే మాదిగల పంతం అని వర్గీకరణకు అండగా ఉన్న బిజెపిని గెలిపించడమే మాదిగల లక్ష్యం అని మాట్లాడటం జరిగింది కొంతమంది బానిసలు పనికట్టుకుని కృష్ణమాదిగ నీ నిమర్శిస్తున్నారని పద్ధతి మార్చుకుంటే మంచిదని లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించడం జరిగింది జాతి కోసం 30 సంవత్సరాలు ఎటువంటి రాజకీయ పదవులు ఆశించకుండా జాతి కోసం పరితపిస్తున్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగరనని నరేంద్ర మోడీ వలన సామాజిక న్యాయం జరుగుతుందని మాదిగ ఆకాంక్షను ఏబిసిడి వర్గీకరణ మోడీ తో సాధ్యమని మేము దాన్ని విశ్వసిస్తున్నామని అందుకే సంపూర్ణ మద్దతు బిజెపికి ఇస్తున్నామని తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మాదిగల వ్యతిరేక పార్టీలుగా ప్రతి మాదిగ భావించాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇసునేపల్లి అశోక్ మాదిగ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు గాజుల నరసింహారావు మాదిగ మధిర నియోజకవర్గ ఇన్చార్జి హనుమంతరావు మాదిగ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దారెల్లి వెంకటేశ్వర్లు మాదిగ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ చిత్రాల నాగభూషణం మాదిగ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గురునాథం మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఖమ్మం జిల్లా మండల అధ్యక్షులు ఎమ్మెస్పీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్




**ఖమ్మం ప్రతినిధి మే 8 ప్రజా జ్యోతిః:** ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో రిటర్నింగ్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియకు దగ్గర్లో ఉన్నట్లు, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలన్నారు. పోలింగ్ కు ముందు సైలెన్స్ పీరియడ్ లో నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పటిష్ట నిఘా పెట్టాలన్నారు. సీజర్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరు సమానమని, ప్రతిఒక్కరికి సమాన అవకాశం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఫంక్షన్ హాళ్లు, గోడౌన్ల తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్టి చెక్ పోస్టుల పర్యవేక్షణ చేయాలన్నారు. జనసమ్మర్దం ఉన్న అవాసాల్లో, వీధుల్లో, గల్లీల్లో తిరుగుతూ నిఘా పెట్టాలన్నారు. వాహనాలకు అమర్చిన పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ప్రజల్లో ఎన్నికల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ రోజున ఫ్లయింగ్ స్క్వాడ్ పాత్ర ఎంతో కీలకమని, వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పహారా చేయాలని ఆయన అన్నారు. పోలింగ్ టర్నోవర్ తక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో పర్యటించి, సమస్యలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రలోభపెట్టడం చేస్తే, క్విక్ రెస్పాన్స్ టీమ్ కి సమాచారం ఇచ్చి, వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టాలని, గూడ్స్ సెక్షన్ లోను తనిఖీలు చేయాలని ఆయన అన్నారు. ఫంక్షన్ హాళ్ళల్లో శుభ కార్యాలు, ఇతర ఫంక్షన్లు కాక, కుల సంఘాల సమావేశాలు, ఫేక్ ఫంక్షన్లు దృష్టికి వస్తే సదరు ఫంక్షన్ హాల్ యజమాని, ఫంక్షన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి మాట్లాడుతూ, ఓటర్ల ఫిర్యాదులకు వెంటనే స్పందించి, పరిష్కరించాలని, ఫిర్యాదు పరిష్కారం అవుతుందనే నమ్మకం ఓటర్లలో కల్పించాలని అన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల సందర్శన చేస్తూ ఉండాలన్నారు. ప్రచార వాహన అనుమతులు తనిఖీ చేయాలన్నారు. వైన్స్, బార్ లపై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల సందర్శనలు పెంచాలన్నారు. వ్యయ పరిశీలకులు శంకర నంద్ మిశ్రా మాట్లాడుతూ, ఎక్స్పెండించర్ సెన్సిటివ్ జోన్లు, స్లమ్ ప్రాంతాలు గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణ కై చర్యలు తీసుకోవాలని అన్నారు. సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్షించారు. ఈ సమావేశంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, వ్యయ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నామ నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం

**తిరుమలాయపాలెం, మే 8, ప్రజా జ్యోతి :** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలిపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు బుధవారం మండల పరిధిలోని తిప్పారెడ్డిగూడెం గ్రామం లో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 6 గ్యారంటీలు నమ్మి బి ఆర్ఎస్ ను ఓడించారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్న గృహలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, నాలుగు వేల రూపాయలు పెన్షన్లు, ఇవ్వటంలో విఫలం చెందారని రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడంలో విఫలం చెందారని ఆయన ఆరోపించారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ 24 గంటలు విద్యుత్తు, మిషన్ కాకతీయ పథకం ద్వారా గ్రామాల్లో ఉన్న చెరువులను పునర్ధరించి పూడికలు తీసి అభివృద్ధి చేశారని ఆయన తెలిపారు గతంలో ఈ ప్రాంతంలో తీవ్రంగా నీటి ఎద్దడి ఉన్నప్పుడు నామ ట్రస్టు ద్వారా ట్యాంకర్లతో మంచినీటి ని సరఫరా చేసి ప్రజలను ఆదుకున్నారని అలాంటి మన నామ నాగేశ్వరరావు కు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వేల్పుల సైదులు, కంభంపాటి సుధాకర్, తాతా నాగేశ్వరరావు, అచ్చా బాబు, సంగు ఐలయ్య, సంగు మల్లిబాబు, సంగే పొంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సినీ హీరో విక్టరీ వెంకటేష్ ను కలిసిన డాక్టర్ కోటా రాంబాబు



**మధిర మే 8 ప్రజా జ్యోతిః** సినీ హీరో విక్టరీ వెంకటేష్ ను ప్రముఖ వైద్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ప్రత్యేకంగా కలిశారు ఖమ్మం జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం పట్టణంలో ప్రచారానికి విచ్చేసిన దగ్గుపాటి వెంకటేష్ ను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు

# మరోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం

**దేశాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ**

**విపక్షాలకు ఓటు అడుగే హక్కు లేదు**

**కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, మే 8, ప్రజా జ్యోతి :** మరోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని దేశ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ ప్రజా సంక్షేమం బిజెపి తో నే సాధ్యమని విపక్షాలకు ఓటు అడిగే హక్కు లేదని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామం లో రాత్రి జరిగిన కార్నర్ మీటింగ్ సభలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలు, రైతులు, కార్మికుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు బిజెపి సాధించిన విప్లవమాత్మక విజయాలు సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తాయని ప్రజలందరూ బిజెపి పైన మోదీ పైన పూర్తి విశ్వాసంతో ఉన్నారని ఆయన అన్నారు మరోసారి నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రావటం పక్క ఖాయమన్నారు దేశవ్యాప్తంగా కాంగ్రెస్కు డిపాజిట్ గల్లంతు ఖాయమని తెలంగాణలో కాంగ్రెస్ ఏర్పడ్డ నాలుగు నెలల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 హామీలపై ప్రజలు తిరగబడుతున్నారని కాంగ్రెస్ నాయకులు 100 రోజుల్లో అమలు చేస్తామన్న 6 గ్యారంటీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగటానికి వస్తున్నారని ప్రజలందరూ అలాంటి వారిని నిలదీయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో కనగాల వెంకటరామయ్య, పార్లమెంట్అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సతీమణి తాండ్ర వినీలా రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్, బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, గుండ శ్రీనివాస్ రెడ్డి, నల్లగట్టు శ్రీనివాస్, అనంతలు ఉపేందర్, కళ్లెం విజయ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఎలగందుల వీరభద్రం, పాసినేని సంతోష్, బానోత్ గణేష్, జడల శరత్, కోసూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ విజయంతోనే పదేళ్ల బిఆర్ఎస్ పదేళ్ల బిజెపి విధ్వంస పాలనకు చరమగీతం

**మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్**



**మధిర మే 8 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు మధిర శాసనసభ్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు తొండల గోపవరం పంచాయతీలో గల సాయి పురం, తోర్లపాడు గ్రామాలలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ షేక్ కన్నం సాహెబ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పాల్గొని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశంలో అప్రజా స్వామిక వాదాన్ని ప్రజలపై రుద్దుతూ విచ్ఛిన్నకర ఏర్పాటు వాదంతో మత విద్వేషాలు రెచ్చగొట్టి మోడీ ప్రభుత్వం దేశ భవిష్యత్తును విధ్వంసం చేసిందని మణిపూర్ అల్లర్లు మొదలుకొని దళితులపై అత్యాచారాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తూ మరొకవైపు కార్పొరేట్ రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి కేవలం ప్రచార ఆర్భాటాలతోనే 10 సంవత్సరాలు పాటు విధ్వాంస పరిపాలన చేసినటువంటి మోడీ పరిపాలనకు చరమగీతం పాడాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా అవినీతి పరిపాలన చేసి దేశ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అప్పులు ఊబిలోకి నెట్టి స్కీములు స్కామ్ లో ఇరుక్కున్న టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని దేశ భవిష్యత్తు కోసం ప్రాణాలు పణంగా పెట్టిన కుటుంబాల నుంచి దేశాన్ని సమైక్యంగా ఉంచాలని అటువంటి ప్రజాస్వామ్య బద్ధమైనటువంటి విధానాలతో ముందుకు వస్తున్న రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరిచి ప్రధానమంత్రిగా చేసుకోవాలంటే ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి కి ఓటు వేసి అఖండ విజయం అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కాశీబోయిన లక్ష్మణ్ వేల్పుల సత్యం నారాయణ వేల్పుల సాంబయ్య కాశీబోయిన శేషు సుంకర రామారావు బొబ్బిళ్ళ రాంబాబు కాశీబోయిన శ్రీనివాస్ రావు పెసరమల్లి వెంకటేశ్వర్లు ఐలపోగుదాసు ఐదు పోగు నాగేశ్వరరావు మామిళ్ళ నరేష్ సురేష్ ఆకాష్ రామకృష్ణారెడ్డి దర్శనాల వెంకటేశ్వరరావు గిన్నెపల్లి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు

